


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 26 | శనివారం 15 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 26 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 16 SATURDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

## బీసీ విద్యార్థుల డైట్ ..బకాయిలు చెల్లించండి



**అమరావతి,:** బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సచివాలయంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్ష చేశారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో రూ.13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో ఆరు వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించలేదని, రూ.18 కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా, ఈ ప్రక్రియ కూడా మార్చి మూడవ వారం నాటికి పూర్తవ్వాలన్నారు.

**బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్:** పెండింగ్ ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485 హాస్టళ్లలో 2024 మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు. డైట్ ఛార్జెస్‌కు సంబంధించి రూ.185.27 కోట్లు పెండింగులో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52 కోట్ల చెల్లింపునకు సీఎం అంగీకారం తెలిపారు. అదే విధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29 కోట్లు చెల్లించాలని ఆదేశించారు. అలాగే హాస్టళ్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మకూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బీసీ గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. కుప్పంలోనూ బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

**దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు:** బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేబినెట్లో కూడా ఆమోదం తెలిపామని, ఈ మేరకు అవసరమైతే న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, దీనిపై ఇప్పటికే విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రజకులకు మేలు చేకూరేలా రాష్ట్రంలో 2014-19 మధ్య నిర్మించిన దోబీ ఘాట్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్తవి నిర్మించడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రానున్న బడ్జెట్ లో కేటాయించే నిధులతో రాష్ట్రంలో బీసీ భవనాలు పూర్తి చేయాలని ఆదేశించారు. 2014 నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొందిన వారి సమాచారాన్ని సేకరించాలని, వృత్తి ప్రామాణికంగా రుణాలు తీసుకున్న వారు ప్రస్తుతం ఎంతమంది కొనసాగిస్తున్నారో ఆడిట్ చేయాలని ఆదేశించారు.

**బీసీలను హత్య చేసిన వారికి శిక్ష పడాలి:** వైసీపీ హయాంలో బీసీలను ఊచకోత కోశారని, వారి హత్యలపైనా విచారణ వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశం మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని సబ్ కమిటీ నివేదిక రాగానే అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 2014-19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13 కాపు భవనాలను మంజూరు చేసింది. అందులో 5 భవనాల నిర్మాణాలను ప్రారంభించగా, గత ప్రభుత్వం నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసింది. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు వివరించారు. నిర్మాణంలో ఉన్న 42 కాపు కమ్యూనిటీ హాళ్లు కూడా వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, అధికారులు పాల్గొన్నారు.

## రాకేష్ చౌదరి మృతిచెందడం నన్ను కలచి వేసింది: మంత్రి నారా లోకేశ్



అమరావతి: తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కందులవారిపల్లె ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి ఇటీవల ఏనుగుల దాడిలో మృతి చెందడం తెలిసిందే. రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులు ఇవాళ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. దీనిపై ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. రాకేష్ చౌదరి ఏను గుల దాడిలో మృతి చెందడం తనను దిగ్భ్రాం తికి గురిచేసిందని తెలిపారు. "ఏనుగుల దాడిలో మరణించిన కందులవారిపల్లె డిప్యూటీ సర్పంచి రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులు ఉండవల్లి నివాసంలో నన్ను కలిశారు. పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా ఉండే రాకేష్ చౌదరి మృతి చెందడం నన్ను కలచివేసింది. రాకేష్ చౌదరి మృతి పార్టీకి తీరనిలోటు. పార్టీ పటిష్టత కోసం ఆయన ఎంతో కృషి చేశారు. రాకేష్ చౌదరి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చాను" అని లోకేశ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఫొటోలను కూడా పంచుకున్నారు.

## ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి..
## ముహూర్తం ఫిక్స్..

### 15 మంది ఎమ్మెల్యేలతో జాబితా సిద్ధం



ఢిల్లీ : 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. 70 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 స్థానాల్లో బీజేపీ గెలవగా.. ఆమ్ ఆద్మీ పార్టీ 22 స్థానాలలో విజయం సాధించింది.ఈ క్రమంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన సన్నాహాలను కమలం పార్టీ మొదలుపెట్టింది. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైందని తెలిసింది. ఢిల్లీ నూతన సీఎం ప్రమాణ స్వీకారోత్సవం ఫిబ్రవరి 19 లేదా 20న జరిగే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ శాసనసభా పక్ష సమావేశం ఫిబ్రవరి 17 లేదా 18న జరిగే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ పర్యటన ముగించుకుని ఇవాళ లేదా రేపు ఉదయానికి ప్రధాని ఢిల్లీకి రానున్నారు. ప్రధాని మోడీ ఢిల్లీకి చేరుకున్న తర్వాత ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు ముమ్మరం అయ్యే అవకాశం ఉంది.ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీ వచ్చిన వెంటనే ప్రధానితో అమిత్ షా, జేపీ నడ్డా సహా బీజేపీ ముఖ్య నేతలు భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీతో చర్చలు జరిపి ఈ నెల 17, 18 తేదీల్లో శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకోనున్నారు. 19 లేదా 20న ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం జరిగే అవకాశం ఉంది. గెలిచిన 48 మంది ఎమ్మెల్యేలలో 15 మంది పేర్లను షార్ట్ లిస్ట్ చేశారు. వారిలో తొమ్మిది మందిని ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్ పదవులకు ఎంపిక చేస్తారు.ఈ సారి ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియాతో సహా ఆ పార్టీ కీలక నాయకులు పరాజయం పాలయ్యారు. మరోవైపు ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల బరిలోకి దిగిన బీజేపీ.. ప్రభుత్వ అధిపతిని నిర్ణయించడానికి ఉన్నత స్థాయి సమావేశాలను ప్రారంభించింది. ఐదుగురు నాయకులు ..కీలక పోటీదారులుగా ఉద్భవించారు. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో ఆప్ అధినేత కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేష్ వర్మ.. ఢిల్లీలో ముఖ్యమంత్రి అభ్యర్థిత్వానికి పోటీ పడేవారి జాబితాలో ముందున్నారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా పని చేసిన సీనియర్ బీజేపీ నేత విజయేందర్ గుప్తా, గతంలో రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన కీలక బ్రాహ్మణ నేత సతీష్ ఉపాధ్యాయ్, కేంద్ర నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆశిష్ సూద్, వైశ్య సమాజానికి చెందిన ఆర్ఎస్ఎస్ నేత జితేంద్ర మహాజన్ ఇతర పోటీదారులుగా ఉన్నారు.

## అన్ని ఆధారాలతోనే వంశీ ని అరెస్ట్ చేశారు: వంగలపూడి అనిత



అమరావతి: వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్ట్ పై ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వంశీ అరెస్ట్ అక్రమమని వైసీపీ నేతలు ఆందోళన చేస్తున్నారని... వంశీ అరెస్ట్ సక్రమమేనని చెప్పారు. ఆయన అరెస్ట్ విషయంలో కర్మ సిద్ధాంతం కనిపిస్తోందని అన్నారు. అన్ని ఆధారాలతోనే వంశీని అరెస్ట్ చేశారని చెప్పారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి గన్ మ్యాన్ బ్యాగ్ (బ్యాగ్ లో 30 బుల్లెట్ల మేగజీన్ ఉంది) పోవడం దురదృష్టకరమని... ఆయన నిర్లక్ష్యం వల్లే బ్యాగ్ పోయిందని అనిత అన్నారు. ఈ అంశంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందని చెప్పారు. మరో మంత్రి సవిత మాట్లాడుతూ... టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం, కేసు పెట్టిన వ్యక్తిని బెదిరించడం, కిడ్నాప్ చేయడం వంటి చర్యలు దారుణమని అన్నారు. చంద్రబాబు భార్య భువనేశ్వరిని అసెంబ్లీలో అవమానించారని మం డిపడ్డారు. ఆనాటి సీఎం జగన్ అసెంబ్లీలో పైశాచిక ఆనందం పొం దారని మండిపడ్డారు. మహిళలను అవమానించిన రాజ్యాలు కూలి పోయాయని... దీనికి పురాణాలే సాక్ష్యమని చెప్పారు. తల్లిని, చెల్లిని వాడుకుని వదిలేశారని, బాబాయ్ పై గొడ్డలి వేటు వేశారని అన్నారు. అమరావతి మహిళలపై దాడులు చేయించారని మండిపడ్డారు.

## వల్లభనేని వంశీని కస్టడీకి తీసుకుంటాం విజయవాడ పోలీస్ కమిషనర్



అమరావతి: కిడ్నాప్ కేసులో వైసీపీ నేత వల్లభనేని వంశీకి విజయవాడ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ... వల్లభనేని వంశీని కస్టడీకి తీసుకుంటామని చెప్పారు. వంశీని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించామని... నేరం చేసిన ఎవరైనా తప్పించుకోలేని విధంగా టెక్నాలజీ ఉందని తెలిపారు. కేసు విచారణలో ఫోన్ కాల్స్, సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ఏ కారు ఎక్కడి నుంచి వచ్చింది? ఎక్కడకు వెళ్లింది? అనేది టెక్నాలజీ ద్వారా క్లియర్ గా తెలిసిపోతుందని అన్నారు. వంశీ కేసుపై టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామని తెలిపారు. వల్లభనేని వంశీపై కస్టడీ పిటిషన్ ఫైల్ చేస్తామని... పోలీస్ కస్టడీకి తీసుకుంటామని చెప్పారు. మరోవైపు ప్రస్తుతం వల్లభనేని వంశీ విజయవాడ సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వంశీ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక విషయాలను పేర్కొన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న సత్యవర్ధన్ తన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని వంశీ బెదిరించినట్టు తెలిపారు. వంశీకి చట్టాలపై గౌరవం లేదని పేర్కొన్నారు.

## తిరుమల కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ తొలిరోజు విచారణ



అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న కేసులో సిట్ తొలి రోజు విచారణ ముగిసింది. నలుగురు నిందితులపై సిట్ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. ఏయే ప్రాంతాల్లో నెయ్యిని కల్తీ చేశారని ప్రశ్నించారు. నెయ్యి కల్తీ చేయాలని ఎవరైనా మీకు చెప్పారా? అని ప్రశ్నించారు. బోలేబాబా డెయిరీ నుంచి తిరుపతికి తీసుకువచ్చిన నెయ్యి ట్యాంకర్లలో ఎంత శాతం కల్తీ కలిసిందని సిట్ అధికారులు ప్రశ్నించారు. భారీ స్థాయిలో కోరినంత నెయ్యి సరఫరా చేసే సామర్థ్యం లేకపోయినా... ఎందుకు టీటీడీ ప్రతిపాదనకు సరేనన్నారని ప్రశ్నించారు. ఏఆర్ డెయిరీ రాజశేఖర్ తో ఎప్పటి నుంచి పరిచయం ఉంది? కల్తీ నెయ్యి సరఫరా చేసి ఎంత కమీషన్ పొందారు? మీకు సపోర్ట్ చేసిన రాజకీయ నేత ఎవరు? అని సిట్ అధికారులు ప్రశ్నించారు.

# అంగన్వాడి కేంద్రం వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలి: జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 14: భూగర్భ జలాల పెరుగుదలకు అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. భూగర్భ జలాల పెరుగుదలపై సంబంధిత శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. జలవనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. వర్షపునీటిని ఒడిసిపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ భవనాలపై కురిసే వర్షపు నీరు నేరుగా భూమి లోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించడానికి ప్రభుత్వం నిధులను విడుదల చేసిందన్నారు. ఒక్కొక్క ఇంకుడు గుంత నిర్మించడానికి రూ.16,000లు చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 261 అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిబంధనలు అనుసరించి పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. 256 గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ జి రత్నబాబు, ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో ..

# ఘనంగా నిర్వహించిన దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 14: తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు దామోదరం సంజీవయ్య అని జిల్లా ఎస్పీ తుషార్ డూడి కొనియాడారు. తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో అయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం దామోదరం సంజీవయ్య విద్యాభ్యాసం, నిస్వార్థ రాజకీయ జీవితం గురించి పోలీస్ సిబ్బందికి వివరించారు. మిఠాయిలు పంచి సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కర్నూలు నగరంలో నేడు అంతర్భాగంగా ఉన్న కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో ఓ సామాన్య నిరుపేద దళిత కుటుంబంలో మునెయ్య, సుంకలమ్మ దంపతులకు 1921 ఫిబ్రవరి 14న దామోదరం సంజీవయ్య జన్మించారని తెలిపారు. స్వగ్రామంలో 4వ తరగతి వరకు చదివి కర్నూలులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషనరీ పాఠశాలలో విద్యను అభ్యసించి, కర్నూలు మున్సిపాలిటి ఉన్నత పాఠశాలలో చేరి 1938 లో %హా.వా.వా.జ% (ఎస్.ఎస్.ఎల్.సి) జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యాడన్నారు. సంజీవయ్యకు చదువు పట్ల అమిత ఆసక్తిని గుర్తించిన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో సంజీవయ్య చదువులో ఒక్కో మెట్టు ఎక్కుతు మద్రాస్‌లో న్యాయవిద్యను అభ్యసించారాని తెలిపారు. పిన్న వయస్సులోనే రాజకీయాలలోకి ప్రవేశించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ లలో పలు మంత్రిపదవులు చేపట్టారన్నారు. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కిందన్నారు. 1960లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలి దళిత ముఖ్యమంత్రిగా కీర్తిని ఆర్జించారని తెలిపారు. రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటి అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించిన నిస్వార్థ రాజకీయ నాయకుడు సంజీవయ్య అని తెలిపారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు శ్రీ దామోదరం సంజీవయ్య ఇలాంటి మహనీయుల వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఏ.ఓ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డిఎస్పీ విజయసారథి, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఆర్.ఐ మౌలుద్దీన్ డిపిఓ లో విధులు నిర్వహించే వివిధ విభాగాల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పుల్వామా అమరవీరులకు అశ్రు నివాళ్ళు అర్పించిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం




రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 14: బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో మాజీ సైనికులు బ్లాక్ డే నిర్వహించారు. 2019 ఫిబ్రవరి 14 వ తేదీన జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా ప్రాంతంలో ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన 40 మంది వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ బ్లాక్ డే సందర్భంగా బాపట్ల పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాటాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన పుల్వామా అమర వీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన అవసరం ఉంది అని తెలియ జేశారు. మాజీ సైనికుల తరపున పుల్వామా లాంటి ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు, ఇలాంటి పిరికిపందుల చర్యలకు భారతీయ జవాన్లు ఏమాత్రం వెనుకంజ వేసే ప్రసక్తే ఉండదు అని తెలియ జేయటమే కాకుండా, ఉగ్రవాదులను మట్టు బెట్టటానికి భారతీయ సేనలకు అత్యుత్తమమైన శిక్షణ కలిగి ఉంటారు అని తెలియ జేశారు. పుల్వామా ఘటనలో అశువులు బాసిన వీర సైనికుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు, అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ భారత మాతకు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సెక్రటరీ షేక్ కరిమిల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ముఖ్య సలహాదారులు షేక్ నిజాముద్దీన్, సీనియర్ మాజీ సైనికులు %జస్త్రజ% కృష్ణా రావు, వల్లూరి భావన్నారాయణ, కే ఆంజనేయులు, పి రాధా కృష్ణ మూర్తి, రుక్మధరరావు, బసివి రెడ్డి, పీతా సారథి మొదలగువారు పాల్గొన్నారు.

# మునిసిపల్ కమీషనర్ శ్రీ.జి.రఘునాథరెడ్డి ఆధ్వర్యం లో "ఫ్రైడే -డ్రైడే"




రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 14: బాపట్ల పురపాలక సంఘం పరిధిలో 21 వ వార్డు శీలం వారి వీధి నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్రైడే -డ్రైడే కార్యక్రమం ను ఈ రోజు ఉదయం 21వ వార్డ్ నందు మునిసిపల్ కమీషనర్ శ్రీ.జి.రఘునాథరెడ్డి ర్యాలీతో నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా 21వ వార్డు నందు గల అంతర్గత రోడ్లను శుభ్రపరిచారు. డ్రైనేజీలలో గల పూడిక తీత పనులను చేశారు. దోమల నివారణకు ఫాగింగ్ వార్డు మొత్తం జరిగింది. అనంతరం కమిషనర్ గారు మాట్లాడుతూ మన గృహ సముదాయాల చుట్టూ ఉన్న ఉపయోగంలో లేని వస్తువులలో నిలిచి ఉంటే అనగా వాడి పారేసిన కొబ్బరి బోండాలు, ఉపయోగంలో లేని కూలర్లు లో నిలిచి ఉన్న నీరు, టైర్లలో,తొట్టెలలో, కుండీలలో ఉన్న నీటి గృహ యజమానులు గుర్తించి తొలగించడం ద్వారా దోమల లార్వ వృద్ధి చెందకుండా నిర్మూలించవచ్చని ఆయన అన్నారు. వార్డు పరిధిలో గల వాడుకలో లేని బావులు వాటిలో కూడా దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతాయని ఆయన అన్నారు.తగు జాగ్రత్తలు పాటిస్తే మలేరియా డెంగ్యూ లాంటి జ్వరాలు రాకుండా కాపాడుకోగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీమతి. సి.హెచ్.కరుణా గారు, వార్డు ప్రజలు, పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



# తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 14: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు అధ్యక్షతన తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య కాంగ్రెస్ పార్టీ లో తొలి దళిత అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, సంయుక్త మద్రాసు రాష్ట్రములో తొలి దళిత ముఖ్యమంత్రి కావటం తో పాటు ఆంధ్ర రాష్ట్రములోనే కాకుండా కేంద్ర ప్రభుత్వములో కుడా అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించారని, 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ. అరుణ కుమారి అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఇంఛార్జ్ ఓ.ఎస్.ఎ, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ వై. ఫణీంద్ర కుమార్ తదితర బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా ..

# ఘన నివాళ్ళు అర్పించిన జిల్లా కలెక్టర్



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 14: దామోదరం సంజీవయ్య సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచు కోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంజీవయ్య 1960 జనవరి 11న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక గొప్ప సంఘటన అని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రిగా సంజీవయ్య రాష్ట్ర అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లావెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ విజయమ్మ , బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శప్రాయుడు దామోదరం సంజీవయ్య



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 14: దళిత తొలి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారము వివిధ సంఘాల, ఉద్యోగులు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాత మండల పరిషత్ కార్యాలయం దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బండికెళ్ల బాబురావు విశ్రాంత ఉద్యోగి మాట్లాడుతూ సంజీవయ్య ను ఇప్పుడు ఉన్న తరం ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. విశ్రాంత అధ్యాపకులు గడ్డం ఏలియా మాట్లాడుతూ భారత దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పని చేసి ఓల్డ్ ఏజ్ పెన్షన్ రిటైర్డ్ టీచర్స్ పెన్షన్ బెనిఫిటి సౌకర్యం కల్పించిన మొదటి ముఖ్యమంత్రి అని కొనియాడారు . బి.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జి గుదే రాజారావు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్యను నేటితరం పాలకులకు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో దానియే ల్, ఆనందరాజు, చంద్రబాబు, తమలపాకుల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన బాపట్ల డిఎస్పి రామాంజనేయులు




రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 14: బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం చందోలు గ్రామంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను శుక్రవారం డి.ఎస్.పి రామాంజనేయులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఎస్షై తో కలిసి పలు రికార్డులు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా స్టేషన్ పరిధిలో క్రైమ్ రేటు దాని పురోగతి ఏ విధంగా ఉంది తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి రామాంజనేయులు మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా చందోలు పోలీస్ స్టేషన్ ని కూడా తనిఖీ చేసినట్లు తెలిపారు. స్టేషన్లో అన్ని రికార్డులు, రిజిస్టర్లు సంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డిఎస్పి పోలీస్ స్టేషన్ చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే పోలీస్ స్టేషన్ లోకి విష కీటకాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. వివిధ కేసుల్లో పట్టుబడి పోలీస్ స్టేషన్ ఆవరణములో ఉన్న వాహా నాల ను త్వరలోనే వేలం వేయడానికి ఏర్పాట్లు చేస్తామని డిఎస్పి తెలిపారు.

# దామోదరం సంజీవయ్య జయంతికి ఘన నివాళులు



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 14: ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ జి రఘునాథరెడ్డి సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సాధారణ దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య కష్టపడి చదివి కలెక్టర్ స్థాయికి ఎదిగారన్నారు. తర్వాత ఆంధ్రప్రదేశ్ రెండో ముఖ్యమంత్రిగా సేవలందించారు అన్నారు. రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రి ఆయనని పేర్కొన్నారు. వృద్ధాప్య పింఛన్ పథకం రూపకర్త దామోదరం సంజీవయ్యనేనని కొనియాడారు. ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కరుణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జబ్బర్, ఆర్ ఐ ఇమామ్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత సమస్యలు, వత్తిడికి లోనై ..

# వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది: అడిషనల్ ఎస్.పి టి.పి.విఠలేశ్వర్




రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 14: బాపట్ల జిల్లా లో 36 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నందు స్కూల్ బస్ డ్రైవర్ లకు ఉచిత వైద్య పరీక్షలు మరియు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్.పి టి.పి.విఠలేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయంలో మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలని పర్సనల్ సమస్యలతో వత్తిడులకు లోనవుతూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదం జరగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. డ్రైవర్లు డ్రైవ్ చేసి ఇంటికి తిరిగొచ్చేవరకు ఇంటి దగ్గర భార్య, పిల్లలు ఎదురు చూస్తూ ఉంటారన్న విషయాన్ని డ్రైవర్లు గుర్తుపెట్టుకోవాలన్నారు. బస్ లలోనూ ఆటో లలోనూ పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లడం నేరమని తెలిపారు. బస్ లను నడపడానికి కావలసిన అన్ని డాక్యుమెంట్లను ఫోర్స్ లో ఉండేలా చూసుకోవాలన్నారు. టు వీలర్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని కోరారు. ప్రమాదాలలో గాయపడిన వారికి సాయం చెయ్యడానికి పౌరులు అందరు ముందుకు రావాలని, వారికి పోలీసు ల నుండి గాని, మెడికల్ సిబ్బంది నుండి గాని ఏ విధమైన ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగం గా డ్రైవర్లకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఎస్. విజయమ్మ మాట్లాడుతూ డ్రైవర్లు తరచు వైద్య పరీక్షలు చేయించు కోవాలని మరీ ముఖ్యంగా కంటి చూపునకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కోరారు. పి.ఎం.జె. వై జీవిత భీమా పథకం లో జాయిన్ కావాలని డ్రైవర్లను ఆమె కోరారు. డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, టి.కె.పరంధామ రెడ్డి మాట్లాడుతూ స్కూల్ బస్ లను ఎప్పటికప్పుడు కండిషన్లో ఉండేలా చూసుకోవాలని, హైవే జంక్షన్ లలోను, కాలువ పక్క రోడ్ లలోనూ డ్రైవ్ చేసేప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. బస్ లో ప్రయాణించే విద్యార్థులు తమ కుటుంబ సభ్యులుగా భావించి వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్ల పై ఉందని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఆర్.టి.సి, డి.ఎం. బి.శ్రీమన్నారాయణ, ఆప్థమాలజిస్ట్ శ్రీనివాసరావు, సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ, కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ రంగారావు, ప్రసన్నకుమారి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ పి.అంకమ రావు, కిషోర్ బాబు మరియు అధిక సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.



# రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచితం వైద్య శిబిరం

- మద్యం సేవించి వాహనం నడపరాదుల అతివేగం అత్యంత ప్రమాదకరం
- డ్రైవర్లు ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలి

రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 14: డ్రైవర్లు ఆరోగ్య పరిస్థితులు చక్కగా ఉంచుకోవడం వల్ల ప్రయాణిస్తున్నటు వంటి వాహనంలోని ప్రయాణికుల రక్షణ చక్కగా చూసుకుంటూ వాహనం నడపాలని జిల్లా రవాణా శాఖ అధికారి టి పరంధామ రెడ్డి అన్నారు. 36వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను శుక్రవారం బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పి టి.పి విఠలేశ్వర్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీపీ, షుగర్, చెవి, కంటి పరీక్షలో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. డ్రైవర్ల తమ యొక్క ఆరోగ్య స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని బీపీ, షుగర్, కంటి పరీక్షలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంచుకోవాలని తెలిపారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు క్షతగాత్రులను సరైన సమయంలో వైద్యశాలకు తీసుకెళ్లడం వల్ల మీపై ఎలాంటి కేసులు పెట్టడం జరగదని కోర్టుకు పిలవడం ఉండదన్నారు. కేంద్ర ప్రభుత్వం గుడ్ సమ్మర్టన్ యాక్ట్ కింద తగిన విధంగా గౌరవించడం 5000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి పరందమ్మ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు వైద్య పరీక్షలు తప్పనిసరి విధి 6 నెలలకు కండిషన్ బట్టి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని కంటి పరీక్షలు బీపీ షుగర్ తప్పనిసరిగా పరీక్షించుకోవాలని, అలాగే తెల్లవారుజామున రెండు గంటల నుంచి ఫేస్ వాష్ అండ్ మూ అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మొహం కడుక్కోవడం వల్ల నిద్రమత్తు వదిలి రోడ్డు మీద జాగ్రత్తగా నడపడానికి వీలవుతుందని తెలిపారు. అనంతరం జిల్లా వైద్యశాఖ అధికారి విజయమ్మ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే బాధ్యతలను 108 వాహనం ద్వారా వైద్యశాలకు తీసుకువస్తే వారి ప్రాణాలు రక్షించగలు గుతామని అన్నారు. దానినే గోల్డెన్ అవర్ అని అంటారని అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు ఒక గంట సమయాన్ని గోల్డెన్ నెంబర్ అంటారని అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు ప్రథమ చికిత్స చేసే వారిని వైద్యశాలకు తీసుకుని పోవడం వల్ల ప్రాణాలు రక్షించడానికి అవకాశం ఎక్కువగా ఉందని ఆమె పేర్కొన్నారు. అనంతరం పట్టణ సీఐ ఆర్ రాంబాబు మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్లు మాట్లాడుతూ డ్రైవ్ చేయరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ద్విచక్ర వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అధిక వేగం రాష్డావింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు. ఈ వైద్య శిబిరంలో పెద్ద సంఖ్యలో డ్రైవర్ల పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాపట్ల మోటార్ రవాణా శాఖ అధికారి డిబివి రంగారావు, ప్రసన్న కుమారి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ అధికారి కిషోర్, అంకమ్మరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో ఎలక్ట్రిక్ బస్సులకు ప్రణాళిక










రాయల్ జర్నలిజం (కుప్పం )ఫిబ్రవరి 14 : ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం బెంగళూరులోని తకనాల్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించారు. అక్కడ బస్సులకు ఉపయోగించే ఎలక్ట్రిక్ బ్యాటరీ పనిచేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం, టిడిపి నాయకులు తకనాల్ ఎనర్జీ కంపెనీ వారితో ఎలక్ట్రిక్ బ్యాటరీతో నడిచే బస్సు గురించి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ లో ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయమని ఆర్టీసీ వైస్ చైర్మన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆర్టీసీ బస్సులన్నీ ఎలక్ట్రిక్ బస్సులు గా మార్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు కనిపిస్తుంది.

# రక్తదానం మహాదానం: మండల విద్యాశాఖాధికారి




భీమవరం ఫిబ్రవరి 14:
జిల్లా కలెక్టర్ సి.నాగరాణి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ వివిధ ప్రభుత్వ శాఖల నుండి రక్త సేకరణలో భాగంగా జిల్లా విద్యాధికారి శ్రీ నారాయణ గారి ఆదేశాల ప్రకారం నేడు విద్యాశాఖ నుండి రాయలం గ్రామపంచాయతీలో గల ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.విద్యాశాఖ నుండి రక్తసేకరణలో భాగంగా ఈరోజు భీమవరం పట్టణంలోని రాయలం గ్రామంలో రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ నందు ఆకివీడు కాళ్ళ, మరియు ఉండి మండలాల ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు రక్తదానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ ఎం శివరామభద్రి రాజు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ ద్వారా సేకరించిన రక్తం ఎంతో మంది జీవితాలను కాపాడుతుందని, భీమవరం పట్టణానికి దగ్గరలో రాయలం గ్రామం లో రెడ్ క్రాస్ సంస్థ నూతన భవనంలో అత్యంత ఆధునికమైన పరికరాలతో నిర్వహిస్తున్నామని, ఇది జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, రక్తం కావలసినవారు వేరొక్ దాతను తీసురాకుం డానే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తో నేరుగా బ్లడ్ సెంటర్ కు వచ్చి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రక్తాన్ని తీసుకువెళ్లవచ్చని అన్నారు. విద్యాశాఖ నుండి ఎక్కువమంది రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈరోజు జరిగిన క్యాంపులో ఆకువీడు మండల విద్యాశాఖాధికారి శ్రీ వి.సీతారామ య్య ప్రసన్న భారతి, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపా ధ్యాయులు (అంద మహిళ ) రక్తదానం చేసి అందరి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారుగా 25 మంది రక్తదాతలు రక్తదానం చేయడం జరిగింది రత్తదాతలను మండల విద్యాశాఖాధికారులు రవీంద్ర , వి సీతారామయ్య మరియు బి.జ్యోతి , రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ శివరామ భద్రిరాజు సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలియజేశారు. రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ ట్రెజరర్ కె బి తిరుపతిరాజు, కోఆర్డినేటర్ మల్లేశ్వరరావు, లైఫ్ మెంబర్ జీ కృష్ణారావు బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ, విశాఖలో ఆటోవాలాలకు అదిరిపోయే న్యూస్..!



అమరావతి :విజయవాడ, విశాఖలో ఆటోవాలాలకు కూటమి సర్కార్ శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో మారుతున్న పరిస్థితులు, ప్రయాణికుల అవసరాలు, కాలుష్యం వంటి అంశాల్ని పరిగణనలోకి తీసుకుని ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే దీన్ని వెంటనే అమల్లోకి కూడా తీసుకొచ్చింది. దీంతో కొత్తగా మరిన్ని ఆటోలు విజయవాడ, విశాఖ నగరాల్లో ఇక రోడ్లపై కనిపించబోతున్నాయి. అలాగే కొత్తగా ఈ వృత్తిలోకి వచ్చే వారికి కూడా అవకాశాలు పెరకబోతున్నాయి.ప్రతీ రాష్ట్రంలోనూ నగరాల వారీగా ఆటోలకు ఇచ్చే పర్మిట్ల విషయంలో ఆంక్షలు ఉంటాయి. ఆయా నగరాల్లో కాలుష్యం, ఇతర పరిస్థితుల ఆధారంగా రవాణాశాఖ వీటిని కేటాయిస్తుంది. ఈ ప్రకారం రవాణాశాఖ నిర్ణయించిన దాని కంటే ఎక్కువ ఆటోలు అమ్మకూడదు. అలాగే అవి రోడ్లపై తిరగకూడదు కూడా. ఈ లెక్కన ప్రస్తుతం విజయవాడలో 8700 ఆటోలకు, విశాఖలో 8400 ఆటోలకు మాత్రమే పర్మిట్లు ఉన్నాయి. వీటి సంఖ్య పెంచాలనే డిమాండ్లు కూడా ఎప్పటి నుంచో ఉన్నాయి. అయితే ప్రభుత్వాలు మాత్రం చాలా కాలంగా వీటిపై తాత్సారం చేస్తూ వచ్చాయి.కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం విజయవాడ, విశాఖ నగరాల్లో ఆటోల పర్మిట్ల జారీ పరిమితుల్ని పెంచడం కాదు ఏకంగా ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం ఇకపై ఈ రెండు నగరాల్లో ఎన్ని ఆటోల వరకైనా పర్మిట్లు జారీ చేయబోతున్నారు. గతంలో విజయవాడ నగరంలో 2015లో 4500 ఆటోలకు కొత్తగా పర్మిట్లు ఇచ్చారు. అప్పట్లో రాజధానిగా మారడంతో నగరంలో అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు వాటి సంఖ్యపై పరిమితి ఎత్తేశారు. దీంతో కొత్తగా ఎన్ని ఆటోలకైనా పర్మిట్లు లభించబోతున్నాయి.ప్రభుత్వ నిర్ణయం వెనుక కీలక కారణాలున్నాయి. రాష్ట్రంలోని చాలా పట్టణాలు, నగరాల్లో ఇప్పుడు పాత డీజిల్ ఆటోల స్థానంలో బీఎస్ 6, సీఎన్జీ, ఎల్పీజీ, బ్యాటరీ ఆటోలే కనిపిస్తున్నాయి. ఇప్పుడు డీజిల్ ఆటోల్ని నడిపేందుకు డ్రైవర్లు కూడా ఇష్టపడటం లేదు. దీంతో ఎలాగో కొత్తరకం ఆటోలతో కాలుష్యం పెరిగే అవకాశాలు లేవు. దీంతో విజయవాడ, విశాఖ నగరాల్లో ఆటోల పర్మిట్లలపై పరిమితులు ఎత్తేశారు. మిగతా చోట్ల ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో ఎలాగో అక్కడ కొత్త పర్మిట్లు రెగ్యులర్ గానే లభిస్తున్నాయి.

## ఏపీలో కొత్తగా 4 జాతీయ రహదారులు.. ఈ రూట్‌లోనే, ఆ జిల్లా రూపు రేఖలు మారిపోతాయి



అమరావతి : ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో హైవేలపై ఫోకస్ పెట్టింది.. కొత్తగ మరికొన్ని హైవేల నిర్మాణంపై కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. నంద్యాల జిల్లాలో కొత్తగా నాలుగు జాతీయ రహదారులకు సంబంధించి ప్రతిపాదనలు వెళ్లాయి. జాతీయ రహదారి-44, జాతీయ రహదారి-40 అనుసంధానం చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఓ వైపు అమరావతికి కనెక్ట్ చేస్తూనే.. జిల్లాలోని అన్ని ప్రధాన రహదారుల్ని కనెక్ట్ చేసేలా ప్లాన్ చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకు ప్రాధాన్యం ఇస్తోంది.. ఇప్పటికే గ్రామ, మండలం, పట్టణ, నగరాల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టారు. అలాగే నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు, మిగిలిన ప్రధాన రహదారుల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నారు. అంతేకాదు కొత్తగా జాతీయ రహదారుల నిర్మాణంపై కూడా కేంద్రాన్ని సంప్రదిస్తున్నారు. కొత్త ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపిస్తున్నారు. తాజాగా నంద్యాల జిల్లాలో జాతీయ రహదారులపై కూటమి ప్రభుత్వం ఫోకస్ పెట్టింది.నంద్యాల జిల్లాలో నాలుగు జాతీయ రహదారుల నిర్మాణంపై ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. ఈ మేరకు నాలుగు నేషనల్ హైవేలను చేపట్టాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. జిల్లాలో జాతీయ రహదారి-44, జాతీయ రహదారి-40 అనుసంధానం చేసేలా ప్యాపిలి నుంచి పాణ్యం వరకు నాలుగు రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపారు. ఈ రోడ్లు పూర్తయితే నల్లమల- ఎర్రమల కొండలను కలిపేలా ప్రయాణం చేయొచ్చు.. అలాగే రవాణా రంగానికి ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు.ప్యాపిలి నుంచి పాణ్యం వరకు నిర్మాణం చేసే ఈ జాతీయ రహదారి బనగానపల్లి మీదుగా వెళు ంది. అలాగే బనగానపల్లి- కోవెలకుంట్ల, బేతంచెర్ల- బనగానపల్లి మీదుగా కొత్తగా నేషనల్ హైవేలను నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు అధికారులు. అంతేకాదు కోవెలకుంట్ల-ఆళ్లగడ్డ మధ్య 10 మీటర్ల పొడవున రోడ్డును ఆధునికీరించనున్నారు. దీనికి అవసరమయ్యే భూమిని సేకరించనున్నారు అధికారులు. అలాగే గతంలో నిలిచిపోయిన అమరావతి- అనంతపురం రహదారికి ఇటీవలే కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. నంద్యాల జిల్లాలో కీలకమైన బేతంచెర్ల- డోన్ మధ్య ఎన్‌హెచ్ 340బీ రహదారి పనులు రూ.600 కోట్లతో జరుగుతున్నాయి.మరోవైపు నంద్యాల జిల్లా అమరావతికి నాలుగు లైన్ల రహదారి ఏర్పాటు కానుంది. ఈ మేరకు అనంతపురం నుంచి గుంటూరు వరకు ఉన్న ఎన్‌హెచ్- 544డీని విస్తరించనున్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం బుగ్గ నుంచి నంద్యాల జిల్లాలోని శిరివెళ్ల మండలం పచ్చర్ల శివారు వరకు ఈ నేషనల్ హైవేను విస్తరిస్తారు. ఇటీవల మోర్త్ (కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ) ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అనంతపురం-అమరావతి నేషనల్ హైవేకు 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది.. భూసేకరణ ప్రక్రియ ప్రారంభంకాగా.. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రభుత్వం మారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే టీడీపీ ప్రభుత్వంలో రూపొందించిన అలైన్‌మెంట్ మార్చి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపడతామన్నారు. కాకపోతే పనులు చేపట్టకుండా ప్రకటనల వరకే పరిమితం అయ్యారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ హైవే నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి.. పనులు జరుగుతున్నాయి.

## వైఎస్ జగన్ సరికొత్త స్ట్రాటజీ.. మాజీ మంత్రికి ప్రమోషన్, విజయసాయిరెడ్డి స్థానంలో



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల్లో దారుణంగా ఓడి వైఎస్సార్‌సీపీ పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టింది. పార్టీ , నేతల నియామకంలో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వైఎస్ జగన్ వరుసగా నేతలతో సమావేశం అవుతున్నారు.. ఈ క్రమంలో పార్టీలోక కీలక నియామకం చేశారు. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్‌గా మాజీ మంత్రి కురసాల కన్నబాబును నియమించారు. అలాగే కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా మాజీ మంత్రి దాడిశెట్టి రాజాను నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ దారుణంగా ఓడిపోయింది. ఆ పార్టీ కేవలం 11 స్థానాలకు పరిమితమైంది.. ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్‌సీపీకి వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు ఒక్కొక్కరుగా జారుకుంటున్నారు.. వైఎస్సార్‌సీపీకి గుడ్ బై చెప్పి కూటమి పార్టీల్లో చేరుతున్నారు. తాజాగా వైఎస్సార్‌సీపీలో కీలక నేతగా ఉన్న విజయసాయిరెడ్డి కూడా పార్టీకి, ఎంపీ పదవికి రాజీనామా చేశారు.. రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. ఈ పరిణామాలతో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు.. పార్టీలో సమూల మార్పులు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాల వారీగా పార్టీ అధ్యక్షుల్ని మార్చారు.. అలాగే రీజినల్ కోఆర్డినేటర్‌లను కూడా మార్చేశారు. తాజాగా జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు.ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్తగా మాజీ మంత్రి కురసాల కన్నబాబును నియమించారు. మొన్నటి వరకు ఆ పదవిలో విజయసాయిరెడ్డి ఉన్నారు. ఆయన ఇటీవలే ఎంపీ పదవికి, వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు.. వ్యవసాయం చేసుకుంటాను అన్నారు. ఈ క్రమంలో విజయసాయిరెడ్డి స్థానంలో మాజీ మంత్రి కన్నబాబును ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్తగా పార్టీ నియమించింది. అలాగే కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా మాజీ మంత్రి దాడిశెట్టి రాజాను, రాష్ట్ర కార్యదర్శులుగా చిట్లూరు రమేష్ గౌడ్, రాచమల్లు రవిశంకర్‌రెడ్డిలను నియమించినట్లు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.వైఎస్ జగన్ పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టారు.. వైఎస్సార్‌సీపీ నుంచి ఎవరూ బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కొద్దిరోజులుగా జిల్లాలవారీగా నేతలతో సమావేశమవుతున్నారు. అవసరమైన చోట్ల పార్టీలో మార్పులు, చేర్పులు చేస్తున్నారు. తాను కూడా త్వరలోనే ప్రజల్లోకి వస్తానని చెబుతున్నారు.. ఇక జగన్ 2.%వా%ను చూస్తారంటూ కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో కేవలం 8 నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని.. ఈసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ శ్రేణులకు అండగా ఉంటానని.. మరో 30 ఏళ్లు అధికారంలో ఉంటామన్నారు.

## ప్రేమికుల దినోత్సవం రోజే దారుణం.. ప్రేమించలేదని యువతిపై యాసిడ్ పోశాడు



అమరావతి : అన్నమయ్య జిల్లాలో దారుణం జరిగింది. గుర్రంకొండ ప్యారంపల్లెలో యువతిపై యాసిడ్ దాడి కలకలం రేపింది. ఓ యువకుడు యువతి తలపై కత్తితో గాయపరిచి మొహంపై యాసిడ్ పోశాడు.త వ్ర గాయాలపాలైన బాధితురాలిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఏప్రిల్ 29న ఆమె పెళ్లికి ముహూర్తం ఫిక్స్ అయ్యింది.. ఈ క్రమంలోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. నిందితుడిని మదనపల్లెలోని అమ్మచెరువు మిట్టకు చెందిన గణేష్‌గా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు.ప్రపంచవ్యాప్తంగా ప్రేమికుల దినోత్స వాన్ని యువత ఘనంగా జరుపుకుంటున్నారు. కానీ ఆంధ్రప్ర దేశ్‌లో మాత్రం ఓ యువకుడు తను ప్రేమించిన యువతిపై కత్తితో దాడి చేసి యాసిడ్ పోయడం కలకలం రేపింది. అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ప్యారంపల్లికి చెందిన జనార్దన్, రెడ్డెమ్మ దంపతుల కుమార్తె గౌతమి మదనపల్లెలోని ఓ ప్రైవేటు కాలేజీలో డిగ్రీ పూర్తి చేసి మదనపల్లెలోని కదిరి రోడ్డులో బ్యూటీ పార్లర్ నిర్వహిస్తోంది. ఇవాళ ఉదయం మదనపల్లె అమ్మచెరువు మిట్టకు చెందిన గణేష్ గౌతమి తలపై కత్తితో పొడిచి యాసిడ్‌తో దాడి చేశాడు.యువతి తీవ్రంగా గాయపడగా కుటుంబ సభ్యులు వెంటనే మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందిస్తున్నారు. గౌతమికి పీలేరు జగన్ కాలనీకి చెందిన శ్రీకాంత్‌తో పెళ్లి కుదిరింది.. ఏప్రిల్ 29న వివాహానికి ముహూర్తం ఫిక్స్ చేశారు. అయితే అమ్మచెరువు మిట్టకు చెందిన గణేష్ ప్రేమ పేరుతో గౌతమి వెంటపడుతున్నట్లు తెలుస్తోంది. యువతికి వివాహం నిశ్చయమైందని తెలుసుకుని ఇలా దాడి చేసినట్లు అనుమానిస్తున్నారు. ఇవాళ ఉదయం గౌతమి తల్లిదండ్రులు పాలు పితకడానికి వెళ్లడాన్ని గమనించిన గణేష్.. నేరుగా ఆమె ఇంటికి వెళ్లి గౌతమి తలపై కత్తితో దాడి చేశాడు.. ఆ తర్వాత మొహంపై యాసిడ్ పోశాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి వెళ్లి వివరాలు ఆరా తీశారు.. కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు.

కారులో మంటలు.. తప్పిన ప్రమాదం

మరోవైపు అరగొండ-చిత్తూరు మెయిన్ రోడ్డులో ఐరాల క్రాస్ దగ్గర గురువారం రాత్రి ఓ కారులో మంటలు చెలరేగాయి. తిరుపతికి చెందిన భక్తులు కారులో తమిళనాడు రాష్ట్రం వేలూరు సమీపంలోని బంగారు గుడికి వెళ్లి తిరిగి కాణిపాకం వస్తున్నారు. ఈ క్రమంలో ఐరాల క్రాస్‌లో కారు ఇంజిన్‌లో సమస్యతో ఆగిపోయింది.. డ్రైవర్ బ్యానెట్ తీసి చూస్తుండగా ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. కారులో మంటలు చెలరేగిన వెంటనే అందరూ కిందకు దిగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కారు మాత్రం మంటల్లో కాలిపోయింది.

## తిరుమలలో మళ్లీ చిరుత సంచారం.. భక్తులకు టీటీడీ కీలక సూచనలు

అమరావతి :తిరుమలలో చిరుత సంచారంతో భక్తులు ఆందోళనలో ఉన్నారు. గురువారం సాయంత్రం అలిపిరి మెట్ల మార్గంలో ముగ్గుబావి దగ్గర చిరుత సంచరిస్తోంది. వెంటనే అటవీశాఖ అధికారులు అలర్ట్ అయ్యారు.. పెద్దగా శబ్దాలు చేయడంతో చిరుత అడవిలోకి వెళ్లిపోయింది. దీంతో భక్తుల్ని టీటీడీ అలర్ట్ చేసింది.. గుంపులుగా వెళ్లాలని సూచించారు. అలిపిరి నడక మార్గంలో ఏడో మైలు నుంచి నరసింహస్వామి ఆలయం వరకు భక్తులను గుంపులుగా పంపిస్తున్నారు. తిరుమలలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. గురువారం రాత్రి అలిపిరి నడక మార్గంలోని ముగ్గుబావి సమీపంలో చిరుత సంచారాన్ని గుర్తించారు. వెంటనే అటవీశాఖ సిబ్బంది అప్రమత్తం అయ్యారు.. పెద్దగా శబ్దాలు చేయడంతో చిరుత వెంటనే అడవిలోకి వెళ్లిపోయింది. చిరుత సంచారంతో భక్తుల కోసం భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు టీటీడీ అటవీశాఖ అధికారులు తెలిపారు. గురువారం సాయంత్రం 6 గంటల తరువాత ఏడో మైలు నుంచి నరసింహస్వామి ఆలయం వరకు భక్తులను గుంపులుగా అనుమతిస్తున్నారు. భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. గుంపులుగా నడిచి వెళ్లాలని సూచించారు.తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో ప్రణయ కలహోత్సవం వేడుకగా జరిగింది. ప్రతి సంవత్సరం అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సాయంత్రం 5 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారు పల్లకి ఎక్కి ఆలయ ప్రాంగణంలోని కుంభహారతి మండపం వద్దకు, అమ్మవార్లు చెరొక పల్లకిపై స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జియ్యంగారు పూలచెండ్లతో విహారయాత్రకు వెళ్లి వచ్చిన స్వామివారిని మూడుసార్లు తాడించారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు. అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ ధనంజయ, ఇతర అధికారులు పాల్గొన్నారు.శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం గురువారం వేడుకగా జరిగింది. ఫిబ్రవరి 18 నుండి 26వ తేదీ వరకు ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం తెలిసిందే. ఉదయం 6.30 నుంచి 10.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా తిరుపతికి చెందిన శ్రీ పరదాల మణి రెండు పరదాలు, రెండు కురాళాలను ఆలయానికి విరాళంగా అందజేశారు.

# ఏపీలో రిజిస్ట్రేషన్లపై సర్కార్ గుడ్ న్యూస్-వెయిటింగ్‌కు చెక్ ...!

అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆస్తుల రిజిస్ట్రేషన్ల విషయంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రిజిస్ట్రేషన్ల శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఆ మేరకు భారీ మార్పులు చేపడుతోంది. ముఖ్యంగా ఎప్పటికప్పుడు మారుతున్న వినియోగదారుల అవసరాల్ని దృష్టిలో ఉంచుకుని కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇదే క్రమంలో ప్రభుత్వం మరో సంచలన ఉత్తర్వులు ఇచ్చింది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాగానే సబ్-రిజిస్ట్రార్ ఆఫీసుల్లో బ్రిటీష్ కాలం నాటి రెడ్ టేబుల్ పోడియం వ్యవస్థను తొలగించింది. అధికార దర్పానికి చిహ్నంగా ఉన్న ఆ పోడియాలను తొలగించింది. అలాగే రిజిస్ట్రేషన్ల విలువల్లో మార్పులు చేస్తూ తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పుడు ఆస్తుల రిజిస్ట్రేషన్ల కోసం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు వచ్చే వినియోగదారులకు పడిగాపులు లేకుండా చేసేందుకు మరో ఉత్తర్వు జారీ చేసింది.దీని ప్రకారం ఇకపై ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే సబ్ -రిజిస్ట్రార్ ఆఫీసులకు వచ్చి పడిగాపులు పడాల్సిన అవసరం లేదు. దీనికి బదులు ఇంట్లోనే కంప్యూటర్ ముందు కూర్చుని రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకుంటే సరిపోతుంది. ముందుగానే స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు ఇచ్చిన డేట్ కు ఆఫీసుకు వెళ్తే సరిపోతుంది. ఎలాంటి పడిగాపులు లేకుండా సింపుల్ గా మీ రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. ఈ మేరకు



ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తాజాగా ఏపీ కేబినెట్ తీసుకున్న నిర్ణయం మేరకు దీన్ని ముందుగా జిల్లా కేంద్రాల్లో ఉన్న రిజిస్ట్రార్ ఆఫీసుల్లో అందుబాటులోకి తెస్తారు. ఆ తర్వాత క్రమంగా అన్ని ఆఫీసులకు వర్తింపజేస్తారు. ఇలా స్లాట్ బుక్ చేసుకునేందుకు రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్ సైట్ లోకి వెళ్లి వివరాలు నింపితే సరిపోతుంది. దీనికి ఎలాంటి ఛార్జీలు కూడా లేవు. అయితే స్లాట్ క్యాన్సిల్ చేసుకుంటే మాత్రం రూ.100, , రీషెడ్యూలింగ్ కు అయితే రూ.200 వసూలు చేయాలని నిర్ణయించారు. పని దినాల్లో సాయంత్రం 5 గంటల వరకూ ఇలా స్లాట్స్ బుక్ చేసుకోవచ్చు. సెలవు దినాల్లో స్లాట్ కావాలంటే మాత్రం 5 వేలు చెల్లించాల్సి ఉంటుంది.

# విద్యార్థులకు ఎగిరి గంతేసే వార్త.. ఇకపై సర్టిఫికెట్లు పోయినా పర్లేదు.. ఈ ఒక్కటి ఉంటే చాలు




హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులందరికీ 'అపార్ ఐడీ' అందించాలని ఇటీవల కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో విద్యాశాఖ ఆ దిశగా చర్యలు చేపట్టింది. వచ్చే జూన్ నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని ఇప్పటికే అన్ని వర్సిటీలు, కళాశాలల యాజమాన్యాలను ఆదేశాలు జారీచేసింది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ వన్ నేషన్-వన్ స్టూడెంట్ పేరిట 12 అంకెల ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ.. అదే అపార్ గుర్తింపు సంఖ్య ఇవ్వాలని కేంద్ర విద్యాశాఖ నిర్ణయించింది. అందులోభాగంగానే అపార్ ఐడీలను రూపొందించడంలో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది అంబేద్కర్ యూనివర్సిటీ. ఇప్పటికే 75 శాతం అపార్ ఐడీలను క్రియేట్ చేసింది.ఈ విషయాన్ని రెండ్రోజుల క్రితం జాతీయ స్థాయిలో నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో రాష్ట్ర కళాశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థులకు పూర్తి స్థాయిలో అపార్ ఐడీ క్రియేట్ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లుతున్నట్లు తెలిపారు. సాంకేతిక పరమైన సమస్యలు వస్తే నిపుణులు వెంటనే ఆ విద్యార్థికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ అపార్ ఐడీ పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. దీంతో కేంద్ర విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాఠి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని అభినందించారు. 100 శాతం అపార్ ఐడీలు అతి త్వరలోనే పూర్తిచేసి రికార్డ్ క్రియేట్ చేయాలన్నారు.

# ఖమ్మం జిల్లా అంగన్వాడీ స్కూల్ లో దారుణం.. చిన్నారి అని కూడా చూడకుండా !



హైదరాబాద్: ఖమ్మం జిల్లా గోపాలపురంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న అంగన్వాడి స్కూల్ లో పాపను ఆయా విచక్షణ రహితంగా కొట్టడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆ దెబ్బలకు తట్టుకోలేక చిన్నారి వీపుపై వాతలు రావడమే కాకుండా జ్వరంతో అనారోగ్యం బారిన పడడంతో ఘటన వెలుగు లోకి వచ్చింది. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న చిన్నారి కుటుంబ సభ్యులు సంబంధిత ఆయాపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ దారుణ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గోపాలపురంలో నివసిస్తున్న బండ్ల వెంకటనారాయణ.. తన మనవరాలిని అంగన్వాడీ సెంటర్ 1 నందు చదుకునేందుకు పంపించారు. అయితే అక్కడ ఆయాగా పని చేస్తున్న ఖాసింబీ విచక్షణ రహితంగా పసి పాప అని కూడా చూడకుండా పచ్చిబరెకతో కొట్టింది. దీంతో చిన్నారికి ఒళ్లంతా వాతలు పడి జర్వం తగిలందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.తన మనవరాలిని కొట్టిన ఆయా సెంటర్ టీచర్ లను తక్షణమే తొలగించాలని లేదంటే సెంటర్ లో చదువుకోవడానికి పిల్లలు రావడానికి భయపడతారని వెంకటనారాయణ అన్నారు. అసలు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను దండించి బెత్తంతో కొట్టె హక్కు ఎవరిచ్చారని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే అంగన్వాడీ సెంటర్ ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న అంగన్వాడీ సెంటర్లోనే పరిస్థితి ఇలా ఉంటే.. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలపై దృష్టి సారించాలని కోరారు.

# మన ఒంగోలు గిత్త ధర రూ.41 కోట్లు.. సీఎం చంద్రబాబు ఏమన్నారో తెలుసా..?



అమరావతి : ఒంగోలు గిత్త మరోసారి ప్రపంచాన్ని ఆకట్టుకుంది.. ప్రకృతి ప్రసాదించిన అద్భుత సంపదలలో ఒకటి ఒంగోలు జాతి గిత్త. వీటి మిలమిల మెరుస్తున్న తెల్లటి శరీరం, బలమైన కండరాలు, గంభీరమైన మూపురం చూసినవారికి ఆశ్చర్యం కలిగిస్తాయి. ఇటీవల బ్రెజిల్‌లో జరిగిన భారీ కాటిల్ వేలంలో ఒంగోలు గిత్త మరోసారి తన అద్భుతతను నిరూపించుకుంది. విటియాన -19 రకానికి చెందిన ఒంగోలు జాతి గిత్త ఏకంగా రూ. 41 కోట్లు పలికింది..

ఒంగోలు గిత్త: నేటి ప్రపంచంలో ఒక మహారథి

ఒంగోలు జాతి గిత్త ఏకంగా రూ. 41 కోట్లు పలకడం ఒంగోలు గిత్త ప్రాముఖ్యతను మరింతగా ప్రపంచానికి చాటింది. ఏకకాలంలో చలి, వేడిని తట్టుకునే గుణం, గణనీయమైన బలం, అధిక పాల ఉత్పత్తి సామర్థ్యం ఈ జాతికి ప్రత్యేకతను అందిస్తాయి. మిగతా గిత్తలతో పోలిస్తే ఒంగోలు గిత్తలు ఎక్కువ కాలం జీవిస్తాయి.. జెనెటిక్ పరంగా బలంగా ఉంటాయి. వాటి సంతానం కూడా ఇదే విధంగా బలమైన లక్షణాలను కలిగి ఉంటాయి.ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతం ఈ గిత్తల పుట్టినిల్లు. ప్రాచీన కాలం నుంచే భారతదేశ రాజులు, బ్రిటిష్ వాసులు, విదేశీయులు కూడా ఈ జాతి గిత్తల గొప్పతనాన్ని గుర్తించారు. ఒంగోలు గిత్తలను ప్రధానంగా సాగు పనుల కోసం, మాంస ఉత్పత్తికి, అంతర్జాతీయ క్రీడలలో పాల్గొనడానికి వినియోగిస్తారు.

భారీ ధర: ఒంగోలు గిత్తకు అంతర్జాతీయ గౌరవం

బ్రెజిల్‌లో జరిగిన వేలంలో ఒంగోలు గిత్త ఏకంగా 41 కోట్లు పలకడం, ఈ జాతి అంతర్జాతీయ ప్రాముఖ్యతను మరోసారి రుజువు చేసింది. ఇది కేవలం ఒక వృద్ధి చెందిన గిత్త మాత్రమే కాదు.. భారతీయ పశుసంవర్ధక రంగానికి గొప్ప గౌరవం కూడా. గతంలోనూ ఒంగోలు గిత్తలకు అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. మెక్సికో, బ్రెజిల్, అమెరికా, ఆఫ్రికా దేశాల్లో ఈ జాతిని విస్తృతంగా పెంచుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ స్పందన.. సీఎం చంద్రబాబు ఏమన్నారంటే..

ఈ అద్భుత విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. "ఒంగోలు గిత్త ప్రపంచ వేదికపై మరోసారి భారతదేశ గౌరవాన్ని పెంచింది. ఇది రాష్ట్ర పశుసంవర్ధక వారసత్వానికి అద్దం పడుతున్న గొప్ప ఘట్టం" అని అన్నారు."ఒంగోలు జాతి గిత్తలు అత్యుత్తమ శ్రేణి జన్యువులను కలిగి ఉంటాయి. వాటి సంరక్షణ, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తోంది. పాడి రైతులను ఆర్థికంగా మద్దతు ఇవ్వడంతో పాటు, వీటి జాతి మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

ఒంగోలు గిత్తల భవిష్యత్తు - మరింత రుజువు కావాల్సిన సమయం

భారతదేశంలోని పశువుల జాతుల్లో అత్యుత్తమమైనదిగా గుర్తింపు పొందిన ఒంగోలు గిత్తలకు ప్రపంచ మార్కెట్లో విపరీత మైన డిమాండ్ ఉంది. అయితే, ఈ జాతిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. గత కొన్ని దశాబ్దాలుగా వీటి జనాభా కొంత తగ్గినప్పటికీ, ప్రభుత్వ చర్యలు, పరిశోధన సంస్థల కృషి ద్వారా ఇవి తిరిగి పెరుగుతున్నాయి.ఒంగోలు గిత్తలు రాష్ట్ర సంపదకు ప్రతీక, భారత పశుసంవర్ధక రంగానికి గర్వకారణం. ప్రపంచ మార్కెట్లో అత్యధికంగా పలికిన ఈ ఒంగోలు జాతి గిత్త భవిష్యత్తులో మరింత పేరు తెచ్చుకోవాలని ఆశిద్దాం..

# ఏఐసీసీలో మార్పులు చేర్పులకు కసరత్తు..! ప్రియాంకకు కీలక పదవి..?



న్యూఢిల్లీ : వరుస ఓటములతో సతమతమవుతున్న కాంగ్రెస్ పార్టీ.. ఆత్మపరిశీలన మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఏఐసీసీ నాయకత్వంలో మార్పులు, చేర్పులకు శ్రీకారం చుట్టింది. ఫిబ్రవరి నెలాఖరు నాటికి నాయకత్వ మార్పులను ప్రకటించేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కసరత్తు చేస్తున్నారు. మార్పుల్లో భాగంగా వాయనాడ్ ఎంపీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక వాద్రాకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో 99 సీట్లు సాధించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం.. పూర్వవైభవం దిశగా దూసుకెళ్తున్నామని భావించింది. కానీ ఆ విజయానికి ఇండి కూటమిలో 30కి పైగా పార్టీల బలం తోడైందని గ్రహించలేకపోయింది. ఆ వెంటనే జరిగిన కొన్ని రాష్ట్రాల ఎన్నికల్లో మిత్రపక్షాలతో కలిసి పోటీ చేసిన జమ్ము-కాశ్మీర్, జార?ండ్ రాష్ట్రాల్లో విజయం సాధించగా.. ఒంటరిగా పోటీ చేసిన హర్యానాలో చతికిలపడింది. మహారాష్ట్రలో మిత్రపక్షాలతో కలిసి పోటీ చేసినప్పటికీ ప్రత్యర్థి కూటమిని ఎదుర్కోలేకపోయింది. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఒంటరి పోరుతో కనీసం ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. 2015 నుంచి ఢిల్లీలో జరిగిన వరుస మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతాయే తెరవలేకపోయింది.నిలకడగా పేలవమైన ప్రదర్శన చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ మార్పు అవసరమని అగ్రనేతలు భావిస్తున్నారు. మరికొన్ని మాసాల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది(2026) అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసేందుకు ఏఐసీసీలో కీలక మార్పులు, చేర్పుల అత్యవసరం కావడంతో ఆ దిశగా కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే మధ్య అనేక రౌండ్ల సమావేశాలు జరిగాయి. కొన్ని సమావేశాల్లో ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఉన్నారు.

**వేణుగోపాల్ బాధ్యతల వికేంద్రీకరణ**

కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలో "ఆలిండియా కాంగ్రెస్ కమిటీ " అధ్యక్షుడి తర్వాత అత్యంత శక్తివంతమైన పదవి ఏదైనా ఉందంటే అది సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి పదవే. ప్రస్తుతం కేసీ వేణుగోపాల్ ఆ బాధ్యతలు నెరవేర్చుతున్నారు. అలాగే పొలిటికల్ అఫైర్స్ కమిటీకి కూడా చైర్మన్‌గా ఉన్నారు. ఈ రెండింటిలో ఒక బాధ్యతను మరొకరికి అప్పగించే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. అయితే, కేరళ కాంగ్రెస్ ఎన్నికల బాధ్యతలు చేపట్టే వరకు ఆయన తన పదవిలో కొనసాగవచ్చని తెలిసింది.

**తెలంగాణ ఇంఛార్జ్ మార్పు..?**

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పదవుల్లోకి మరో నలుగురు లేదా ఐదుగురిని కొత్తగా తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో ఇప్పటికే ప్రధాన కార్యదర్శులుగా ఉన్నవారిలో కొందరిని తొలగించే అవకాశం కూడా లేకపోలేదు. వారి పనితీరు ఆధారంగా ఈ మార్పులు, చేర్పులు ఉంటాయి. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు వివిధ రాష్ట్రాలకు ఇంచార్జులుగా వ్యవహరిస్తుంటారన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణతో పాటు బిహార్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, అస్సాం రాష్ట్రాల ఇంచార్జుల మార్పులు కూడా ఉంటాయని ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి.అలాగే మరో 8 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులను కూడా మార్చేందుకు కసరత్తు జరుగుతోంది. అధ్యక్ష మార్పు జరిగే రాష్ట్రాల్లో ఒడిశా, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, తమిళనాడు తదితర రాష్ట్రాలున్నాయి. కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్‌ను అస్సాంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించనున్నట్టు తెలిసింది. కర్ణాటకలో కూడా డీకే శివకుమార్ ఉప ముఖ్యమంత్రిగా, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా రెండు బాధ్యతల్లో కొనసాగుతున్నారు. వీటిలో పార్టీ అధ్యక్ష బాధ్యతల్ని మరొకరికి అప్పగించవచ్చు. జార?ండ్ ఇన్‌ఛార్జ్ గులాం అహ్మద్ మీర్‌ను ఆయన సొంత రాష్ట్రం జమ్మూ కాశ్మీర్‌కు పంపించే అవకాశాలున్నాయి.

**ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా గిడుగు రుద్రరాజు?**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా వైఎస్ షర్మిల కంటే ముందు పనిచేసిన గిడుగు రుద్రరాజును ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా తీసుకునే అవకాశం ఉంది. ఆయన ఇది వరకు ఏఐసీసీ కార్యదర్శిగా ఒడిశా రాష్ట్ర కో-ఇంచార్జి బాధ్యతల్ని నిర్వహించారు. విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగంలో ఉన్న రుద్రరాజును ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా తీసుకుని ఏదో ఒక రాష్ట్ర బాధ్యతల్ని అప్పగిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ప్రియాంక గాంధీ వాద్రాకు కీలక పదవి?**

అలాగే వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పార్టీలో ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్నారు. గతంలో ఉత్తర్ ప్రదేశ్ ఇంచార్జిగా వ్యవహరించిన ఆమెకు ప్రస్తుతం ఏ బాధ్యతలూ లేవు. ఈ పరిస్థితుల్లో ప్రియాంకకు మార్పులు, చేర్పుల్లో భాగంగా కీలక బాధ్యతలు అప్పగిస్తారని విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఏదైనా ఒక రాష్ట్ర ఇంచార్జిగా లేదా ఎన్నికల నిర్వహణ / ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్టు పార్టీ నేతలు ఊహిస్తున్నారు.అటు పార్టీ హైకమాండ్‌కు సన్నిహితులుగా భావిస్తున్న బీకే హరిప్రసాద్, సచిన్ రావు, మీనాక్షి నటరాజన్, బీవీ శ్రీనివాస్, పర్గత్ సింగ్, అజయ్ కుమార్ లల్లు, హరీష్ చౌదరి, జిగ్నేష్ మేవాని, కృష్ణ అలవారు, మహ్మద్ జావేద్, అభిషేక్ దత్, ప్రకాష్ జోషి, గణేష్ గొడియాల్ వంటి అనేక మంది నాయకులకు ముఖ్యమైన బాధ్యతలు అప్పగించవచ్చని తెలుస్తోంది. అలాగే రణదీప్ సింగ్ సుర్జేవాలా, భూపేశ్ భగేల్, టీఎస్ సింగ్ దేవ్, భన్వర్ జితేంద్ర సింగ్ లేదా అశోక్ గెహ్లోట్ కూడా పార్టీలో కొత్త బాధ్యతలు అప్పగించవచ్చని చర్చ జరుగుతోంది. ఏఐసీసీ కమ్యూనికేషన్స్ విభాగం సెక్రటరీ జనరల్ జైరామ్ రమేష్ స్థానంలో మరొకరిని నియమించాలని కూడా పార్టీ భావిస్తోంది. అయితే సీనియారిటీ పరంగా ఆయనకు మరో ప్రత్యామ్నాయాన్ని హైకమాండ్ ఇప్పటి వరకు గుర్తించలేకపోయింది. దీంతో మరికొన్నాళ్లు ఆయన్ను ఈ బాధ్యతల్లో కొనసాగించవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# Will 'Jan Vishwas 2.0' deliver real reform

While initiatives like upcoming Jan Vishwas 2.0 aim to ease regulatory burdens, deeper reforms are essential to cut red tape and curb the menace of briberyDespite concerted efforts to combat corruption, red-tapism and bribery remain formidable barriers to business growth in India. The recent "India Business Corruption Survey 2024" presents a troubling picture: 66 per cent of business entities admit to paying bribes, with 54 per cent stating they were coerced to expedite government processes, obtain permits, ensure compliance, or acquire duplicate licenses. The problem is most acute in sectors governed by overreaching officials in labour, GST, income tax, pollution, provident funds, property registration, drug and health departments.The economic impact is undeniable.A survey by EY-FICCI reveals that four out of five respondents believe corruption is a significant deterrent to foreign direct investment (FDI). This underscores the urgent need to overhaul India's compliance framework to foster a transparent, fair, and predictable regulatory environment. While the government initiated compliance reforms two years ago, progress has been sluggish.The Jan Vishwas Act of 2023 was a step forward, decriminalising 180 provisions related to imprisonment clauses that burden businesses and entrepreneurs. However, Finance Minister Nirmala Sitharaman's 2025 budget announcement about 'Jan Vishwas 2.0' aims to further decriminalise around 100 provisions.While this is a welcome step, it barely scratches the surface—over 20,000 provisions with imprisonment clauses remain untouched.

The Constant Flux of Compliance Rules

For Indian businesses, compliance is already a complex challenge, but its intersection with corruption makes it



nearly insurmountable. Regulatory officials often wield compliance provisions as tools to extract bribes. Many businesses report that unofficial payments are still required to secure regulatory approvals, even when all necessary compliances are met. A significant flaw in the system is the enormous subjectivity granted to inspectors, who can threaten imprisonment or factory shutdowns without accountability.Another pressing issue is the overwhelming frequency of compliance updates, which fosters inefficiency and corruption.Over the past year alone, there have been 9,420 compliance updates—an average of 36 daily changes. This staggering rate of change indicates either regulatory incompetence or a deliberate design to create systemic corruption pipelines. A bureaucracy that needs to update rules at such an erratic pace is either incapable of foresight or complicit in fostering an environment where bribes become inevitable.The Food Safety and Standards Authority of India's (FSSAI) recent directive is a promising initiative to curb this chaos. Effective this January, changes to food label regulations will be announced only once a year, offering a model for predictable regulatory changes. Similar measures should be extended across all regulatory bodies

Labour Laws: The Elephant in the Room

A significant portion of compliance-related imprisonment clauses stem from labour laws, which fall under the Concurrent List of the Constitution. While India has replaced 29 colonial-era labour laws with four modern labour codes, they remain in limbo, awaiting implementation. Without this critical step, the long-touted "biggest labour reforms in independent India" remain mere rhetoric. State governments must act swiftly to operationalise these reforms.

Simplifying Business Permits: A Digital-First Approach

Establishing a factory in India requires submitting hundreds of self-attested and notarised documents across more than 40 government departments.This archaic system breeds corruption and inefficiency. A digital-first approach could transform the process. Imagine a scenario where entrepreneurs can apply for factory permissions using a single business identifier, granting regulators access to verified documents via an entity called Digi Locker. Such a tamper-proof, authenticated repository could cut approval times from months to days, mirroring the success of India's Digi Yatra in streamlining airport security.

One Nation, One Business Identity

India's Digital Public Infrastructure (DPI) has revolutionised governance, but business compliance remains fragmented. Entrepreneurs must navigate at least 23 identity numbers issued by various Union and state authorities—from PAN, GSTIN, and CIN to professional tax numbers and factory licenses. Each identifier has its lifecycle, requiring periodic renewals and payments, leading to inefficiencies and corruption.A unified One Nation, One Business Identity system could dramatically simplify compliance, reducing bureaucratic friction and the opportunities for corrupt practices.A small budgetary allocation toward this initiative could streamline regulatory interactions, enhancing India's appeal as a business destination.

A Global Perspective: The US Efficiency Threat

The global competition for investment and talent is intensifying. The United States is advancing governance reforms, including the proposed Department of Government Efficiency (DOGE), to make business operations seamless. If the world's largest economy (GDP: $27 trillion) becomes even more business-friendly, why would investors choose India's $4 trillion economy, where red tape and corruption persist? The answer is simple: they won't. As American efficiency attracts global capital, India risks losing out on both investment and entrepreneurial talent, a fundamental driver of its knowledge economy.

The Way Forward

The time for complacency is over. What was an opportunity yesterday is now an urgent necessity. To sustain its economic momentum, India must dismantle bureaucratic hurdles, create a predictable compliance environment, and eradicate corruption.A clear, well-structured compliance framework—ushered in through Jan Vishwas 2.0—is not just about ease of doing business; it's about safeguarding India's economic future.The government must act decisively to attract global companies and empower Indian entrepreneurs to innovate, expand, and create jobs without fear or unnecessary regulatory friction. India stands at a crossroads. Whether the High-Level Committee for Regulatory Reforms embraces a bold compliance overhaul or hesitates, the stakes are high. The choice is clear: modernise or risk being left behind in the global economic race.

# India's ai diplomacy

India's plan to host the fourth global AI summit in Delhi underscores its strategic push for leadership in AI innovationPrime Minister Narendra Modi's recent visits to Paris and Washington, where he engaged with two of the most influential leaders from the developed world, come at a crucial juncture of shifting geopolitical dynamics. The central theme of these high-level bilateral discussions revolved around advanced technology cooperation in an increasingly fragmented world. India played a significant role as the co-chair of the AI Action Summit in Paris, alongside host nation France. This marked the third global event dedicated to artificial intelligence, drawing comparisons to the Kumbh Mela of technology—bringing together policymakers, corporate leaders, experts, and world leaders.The summit's primary focus was on leveraging the transformative potential of AI, a technology that has been likened to ground-breaking human advancements such as the invention of the wheel and the mastery of fire. Meanwhile, China introduced DeepSeek, a nimble generative AI tool, posing a serious challenge to the near-monopolistic dominance of US tech giants that have invested billions in AI research and development.Compounding the complexities of global AI governance, former US President Joe Biden, during his final week in office, passed an executive order known as the Interim Final Rule (IFR) on the Framework for Artificial Intelligence Diffusion.This order imposed export restrictions on critical software and hardware essential for AI development, targeting nations deemed adversarial to US interests—chiefly China—but also impacting close allies such as India. Global technology stakeholders have since urged the new US administration to maintain consistency with the previously established Regulatory Freeze Order. They have called for the suspension of the AI Diffusion Rule until further review and stakeholder consultations ensure that the regulations align with both national security and international trade interests.Despite industry appeals, President Donald Trump has yet to overturn the executive order signed by his predecessor. However, his




administration issued a fresh executive order on January 23, signalling a possible shift in approach. Within days of assuming office, President Trump reaffirmed the United States' commitment to AI leadership, stating that the country has historically been at the forefront of AI innovation due to its robust free-market economy, world-class research institutions, and entrepreneurial drive. His directive emphasized eliminating barriers that could hinder American AI progress, revoking certain existing AI policies, and reinforcing the US's global leadership in AI. He further asserted that sustaining AI dominance was vital for human advancement, economic competitiveness, and national security. India, aiming for a prominent role in global AI governance, innovation and development, has set forth an ambitious AI mission of its own.This vision, however, is heavily reliant on high-end semiconductor chips and Graphics Processing Units (GPUs) currently controlled by US technology firms. Any restrictions on access to these critical processors could pose significant challenges to India's AI aspirations. Modi's engagements in Paris, India's announcement to host the fourth global AI summit in Delhi, and his discussions with President Trump and other world leaders signal a strategic move toward securing India's place at the forefront of global AI advancements. These diplomatic efforts mark an essential step in navigating the rapidly evolving AI landscape and ensuring India's stake in shaping the future of this transformative technology.

# Russia combines diplomatic strategy with military tactics

Russia's military philosophy extends beyond traditional warfare, incorporating hybrid tactics that blend Eastern endurance with Western innovation Russia's military strategy has long been shaped by its geopolitical position, straddling both Europe and Asia. This dual identity has led to a warfare doctrine that merges Western technological advancement with Eastern strategic depth and endurance. The ongoing evolution of Russian military tactics provides valuable insight into its approach to global conflicts, shaped by a fusion of European and Asian influences. From the European side, Russia has historically adopted a professionalised military structure similar to Western armies, particularly during the Imperial era and through Soviet reforms. Its command structures have evolved to centralise authority while enabling flexibility on the battlefield.The modernisation of weaponry has also followed Western advancements, integrating precision-strike capabilities and network-centric warfare. Drawing lessons from NATO conflicts, Russia has enhanced its rapid manoeuver warfare strategies, incorporating elements of German Blitzkrieg and modern NATO doctrines, which were evident in its campaigns in Georgia and Ukraine.On the other hand, Russia's Eastern influences are deeply rooted in its strategic patience and attritional warfare, a legacy of the Mongol conquests and Soviet-era endurance strategies. Rather than seeking swift victories, Russia often engages in prolonged, resource-draining conflicts that wear down its adversaries over time. Its embrace of asymmetric and hybrid tactics aligns with



guerrilla warfare methods, employing unconventional approaches such as cyberattacks, disinformation campaigns and proxy warfare.This strategic approach mirrors the methods used by China and other Eastern powers, relying on destabilisation rather than direct confrontation. Furthermore, Russia's influence in regional conflicts extends beyond conventional military engagements, utilising mercenaries like the Wagner Group and supporting separatist movements, a strategy similar to Iran's and China's use of regional proxy forces.Russia's military doctrine extends its influence over neighboring states, shaping their security and geopolitical dynamics. Ukraine has been the epicenter of Russia's hybrid warfare, where cyberattacks, military incursions, and disinformation campaigns have been employed to destabilise the country. Belarus remains a critical ally, hosting Russian forces and acting as a logistical facilitator for military operations. The Baltic states—Estonia, Latvia, and Lithuania—are under constant Russian influence, facing frequent cyber intrusions and political destabilisation efforts, despite their NATO membership. In Central Asia, Russia maintains a military and economic presence in former Soviet republics like Kazakhstan, Uzbekistan and Kyrgyzstan, ensuring their alignment within its sphere of influence.Similarly, in the Caucasus, Russia has engaged in military conflicts, as seen in Georgia, and continues to exert influence in Armenia and Azerbaijan through peacekeeping operations and strategic alliances. Beyond its immediate borders, Russia balances relationships with China and India, maintaining military cooperation with the former while supplying arms to the latter, ensuring its strategic autonomy amid shifting global alliances.The geopolitical strategy of the United States in the Russia-Ukraine war has been pivotal in countering Russian aggression through military, economic, and diplomatic means. One of the most significant aspects of US involvement has been its military support for Ukraine. The US has supplied Ukraine with advanced weaponry, including Javelin anti-tank missiles, HIMARS rocket systems, and Patriot air defence systems, significantly enhancing its defensive and offensive capabilities.Another key aspect of the economic strategy has been reducing Europe's dependence on Russian oil and gas. The US.has increased its liquefied natural gas exports to Europe and supported alternative energy sources to mitigate Russia's ability to use energy as a political weapon. Additionally, billions of dollars in direct economic aid have been provided to Ukraine to stabilize its economy and sustain its military operations.India, as a key global player, has maintained a delicate balancing act in the Russia-Ukraine war due to its historical ties with Russia and its growing partnerships with the West. Economically, India has continued its energy cooperation with Russia, increasing imports of Russian oil at discounted prices to mitigate global energy inflation. At the same time, India is expanding its trade partnerships with Western nations to ensure diversification and avoid over-reliance on any single economic partner. In the geopolitical sphere, India has positioned itself as a neutral entity, abstaining from several UN votes condemning Russia and advocating diplomatic dialogue over sanctions.India's military procurement strategy reflects this balance, as it continues to acquire Russian military hardware such as S-400 missile systems while simultaneously strengthening defense ties with the US and France to modernise its armed forces. The broader Indo-Pacific security landscape remains a key concern for India, as it remains wary of deepening Russia-China military ties. Given China's aggressive posturing in the region, India has increased its engagement with Western powers, particularly through the QUAD alliance with the US, Japan and Australia, to counterbalance Chinese influence. Russia's military philosophy extends beyond traditional warfare, incorporating hybrid tactics that blend Eastern endurance with Western innovation. Cyber and information warfare play a significant role in Russia's strategy, heavily influenced by China's cyber tactics.










## 'మీ బంధం ఇలానే కొనసాగాలయ్యా!' - పీటర్సన్ కొడుక్కి కోహ్లీ స్పెషల్ గిఫ్ట్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో ఇంగ్లాండ్ మాజీ స్టార్ పీటర్సన్ కు మంచి అనుబంధం ఉంది. ఇప్పటికే చాలాసార్లు విరాట్ కోహ్లీపై పీటర్సన్ ప్రశంసలు కూడా కురిపించాడు. ఎన్నో సార్లు విరాట్ కు మద్దతుగా నిలిచాడు. అయితే గత కొద్ది రోజులుగా ఇంగ్లాండ్ సిరీస్ లో కోహ్లీ-పీటర్సన్ పేర్లు వార్తల్లో ఎక్కువగా నిలుస్తున్నాయి. ఇద్దరు కలిసి సరదాగా ముచ్చటిస్తున్న వీడియోలు, ఆటపట్టించుకుం టున్న వీడియోలు నెట్టింట్లో తెగ చక్కర్లు కొడుతున్నాయి.ఈ క్రమంలోనే తాజాగా మరోసారి విరాట్ కోహ్లీతో తనకున్న స్నేహ బంధాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశాడు పీటర్సన్. కోహ్లీ తన కుమారుడు డిలాన్ స్టార్ కు జెర్సీపై 'టు డిలాన్, విత్ బెస్ట్ విషెస్' అని ఆటోగ్రాఫ్ చేసి బహుమతిగా ఇచ్చినట్లు తెలిపాడు. అలాగే తన కొడుకు ఆ జెర్సీని ధరించిన ఫొటోను పోస్ట్ చేశాడు. 'ధన్యవాదాలు మిత్రమా..!' అని క్యాప్షన్ కూడా రాసుకొచ్చాడు పీటర్సన్. ఈ పోస్ట్ చూసిన క్రికెట్ అభిమానులు మీ ఇద్దరి మధ్య స్నేహబంధం ఇలాగే కొనసాగాలని అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఆ ఫొటోను తెగ షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు.కాగా, పీటరన్స్ ఐపీఎల్ ప్రారంభంలో ఆర్సీబీ తరఫున ఆడాడు. ఆ సమయంలో కోహ్లీ - పీటర్సన్ మధ్య మంచి స్నేహం ఏర్పడింది. ఐపీఎల్ లో పీటర్సన్ 13 మ్యాచ్ లు ఆడి 32.90 సగటుతో, 135.95 స్ట్రైక్ రేట్ తో 329 పరుగులు సాధించాడు. ఇందులో రెండు అర్ధ శతకాలు ఉన్నాయి. ప్రస్తుతం అతడు కామెంటేటర్ గా రాణిస్తు న్నాడు. ఇంగ్లాండ్ తో జరిగిన వన్డే సిరీస్ లోనూ కామెంటేటర్ గా వ్యవహరించాడు. ఈ సిరీస్ లో టీమిండియా విజయం సాధించింది.

## జాతీయ క్రీడల్లో ముగిసిన తెలుగు అథ్లెట్ల పోరు.. ఎన్ని గోల్డ్ మెడల్స్ సాధించారంటే?



ఉత్తరాఖండ్ వేదికగా ఆతిథ్యమిచ్చిన ప్రతిష్టాత్మక 38వ జాతీయ క్రీడలు ఘనంగా ముగిశాయి. మొత్తంగా ఈ క్రీడల్లో తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన అథ్లెట్లు మంచి ప్రదర్శన కనబరిచారు. పతకాల పంట పండించారు. ఇంతకీ ఎన్ని పతకాలు సాధించారో తెలుసుకుందాం.ఈ నేషనల్ గేమ్స్ లో తెలుగు అథ్లెట్లు చెప్పుకోదగ్గ ప్రదర్శనే చేశారు. పోటీల్లో భాగంగా చివరి రోజు తెలంగాణ ఖాతాలో మరో రెండు కాంస్య పతకాలు వచ్చి చేరాయి. షూటింగ్, నెట్‌బాల్‌లో తెలంగాణ అథ్లెట్లు రాణించారు. షాట్‌గన్ స్కీట్ మిక్స్‌డ్ విభాగంలో బత్తుల మునెక్ - రష్మీ రాథోడ్ ద్వయం కంచు పతకం సాధించింది. మిక్స్‌డ్ నెట్ బాల్ ఈవెంట్ లో తెలంగాణ బ్రాంజ్ మెడల్ దక్కించుకుంది.

**18,26 స్థానాల్లో..** : మొత్తంగా ఈ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ 12 పతకాలను సాధించింది. 7 పసిడి పతకాలు, ఒక రజతం, 6 కాంస్యాలను ఖాతాలో వేసుకుని 18వ స్థానంలో నిలిచింది. తెలంగాణ 3 గోల్డ్ మెడల్స్, 3 రజత పతకాలు, 12 కాంస్య పతకాలను సాధించి మొత్తంగా 18 మెడల్స్ అందుకుని 26వ స్థానంతో ముగించింది.

**అగ్రస్థానంలో ఉన్న జట్టు ఇదే**

ఈ నేషనల్ గేమ్స్ లో సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ అగ్ర స్థానంలో నిలిచింది. 121 పతకాలను ఖాతాలో వేసుకుని తొలి స్థానంలో నిలిచింది. 68 గోల్డ్ మెడల్స్, 26 సిల్వర్ మెడల్స్, 27 బ్రాంజ్ మెడల్స్ ను సొంతం చేసుకుంది. తద్వారా ఈ క్రీడల్లో టాప్ ర్యాంకులో నిలిచింది.

**రెండు, మూడు స్థానాల్లో ఎవరున్నారంటే?**

సర్వీసెస్ తర్వాత మహారాష్ట్ర రెండో స్థానాన్ని అందుకుంది. 54 పసిడి పతకాలు, 71 రజత పతకాలు, 73 కంచు పతకాలతో మొత్తంగా 198 పతకాలను సాధించింది. హరియాణా 48 బంగారు పతకాలు, 47 రజతాలు, 58 బ్రాంజ్ మెడల్స్ ను గెలుచుకుని మూడో స్థానంలో నిలిచింది. మొత్తంగా 153 మెడల్స్ ను ఖాతాలో వేసుకుంది.మొత్తంగా సర్వీసెస్ కన్నా మహారాష్ట్ర, హరియాణా ఎక్కువ పతకాలను సాధించినప్పటికీ రెండు, మూడు స్థానాలతో సరిపెట్టుకున్నాయి. ఎందుకుంటే ఈ రెండు రాష్ట్రాలు స్వర్ణాల్లో వెనకబడ్డాయి. సర్వీసెస్ ఎక్కువ బంగారు పతకాలను సాధించుకుంది.

# కింగ్ డమ్ భాగ్యంకి బంపరాఫరే..!

టాలీవుడ్ లో హీరోయిన్స్ కొరత ఏంటన్నది అందరికీ తెలిసిందే. ఒకటి రెండు హిట్లు పడితే చాలు వరుస ఛాన్సులు వస్తాయి. ఐతే ఒక్క ఫ్లాప్ పడితే మాత్రం మళ్లీ ఛాన్స్ లు రావాలంటే చాలా కష్టం. ఐతే ఇప్పుడు ఆ సీన్ మారింది. ఫ్లాపులు వచ్చినా కూడా కొందరికి అవకాశాలు వస్తున్నాయి. ఆ లిస్ట్ లో మొదటి వరుసలో ఉంది ముద్దుగుమ్మ భాగ్య శ్రీ బోర్స్. బాలీవుడ్ లో సినిమా చేసి ఆ క్రేజ్ తో తెలుగు ఎంట్రీ ఇచ్చింది అమ్మడు. మాస్ మహరాజ్ రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్



కాంబినేషన్ లో వచ్చిన మిస్టర్ బచ్చన్ తో పరిచయమైంది భాగ్య శ్రీ. ఆ సినిమా రిజల్ట్ తేడా కొట్టినా అమ్మడికి తెలుగు ప్రేక్షకులు కనెక్ట్ అయ్యారు.స్టార్ హీరోయిన్ మెటీరియల్ అనిపించిన భాగ్య శ్రీ నెక్ట్స్ రాబోయే సినిమాలతో అదరగొట్టబోతుంది. ప్రస్తుతం అమ్మడు విజయ్ దేవరకొండతో కింగ్ డమ్ సినిమాలో నటిస్తుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్ రీసెంట్ గా రిలీజ్ కాగా దానికి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. విజయ్ దేవరకొండ కూడా చాలా కసితో ఈ సినిమా చేసినట్టు అర్థమవుతుంది. అలాంటి సినిమాలో హీరోయిన్ గా భాగ్య శ్రీ బోర్స్ నటిస్తుంది. కింగ్ డమ్ ఛాన్స్ అమ్మడికి నిజంగానే లక్కీ అని చెప్పొచ్చు.గౌతం తిన్ననూరి సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు వెయిట్ ఎక్కువ ఉంటుంది. మళ్లీ రావా సినిమా లవ్ స్టోరీ అందులో ఆకాంక్ష సింగ్ కి మంచి రోల్ ఇచ్చాడు. జెర్సీలో కూడా అంతే.. ఇప్పుడు కింగ్ డమ్ విజయ్ దేవరకొండ కథ అయినా అందులో తప్పకుండా భాగ్య శ్రీకి మంచి ప్రాముఖ్యత ఉన్న రోల్ ఉంటుందని అంటున్నారు. పాన్ ఇండియా సినిమాల్లో హీరోయిన్స్ అంటే కేవలం సాంగ్స్ కోసమే అన్నట్టు కాకుండా కథలో భాగం అయ్యేలా ఉండాల్సి ఉంటుంది.కింగ్ డమ్ లో భాగ్య శ్రీ రోల్ ఎలా ఉంటుంది. ఈ సినిమా ఆమె కెరీర్ కు ఎలా హెల్ప్ అవుతుంది అన్నది చూడాలి. ఇక ఈ సినిమాతో పాటుగా దుల్కర్ సల్మాన్ కాంతతో పాటుగా ఎనర్జిటిక్ స్టార్ రామ్ సినిమాలో కూడా అమ్మడు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలు అన్నీ వర్క్ అవుట్ అయితే మాత్రం భాగ్య శ్రీ టాప్ ప్లేస్ కి వెళ్లే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు.

# బాలీవుడ్ రొమాంటిక్ మూవీలో శ్రీలీల



టాలీవుడ్‌లో పెళ్లి సందడి సినిమాతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ శ్రీలీల. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది అనడంలో సందేహం లేదు. టాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న శ్రీలీల ఇటీవలే తమిళ్‌లో శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న పరాశక్తి సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక అయ్యింది. కోలీవుడ్‌లో మొదటి సారి నటించబోతున్న ఈ అమ్మడు త్వరలోనే హిందీలోనూ ఈ అమ్మడు ఒక సినిమాను చేయబోతుంది. ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి.బాలీవుడ్‌లో రొమాంటిక్ మ్యూజికల్ ఆషికి ఫ్రాంచైజీకి మంచి క్రేజ్ ఉంది. ఇప్పటి వరకు వచ్చిన రెండు పార్ట్‌లు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇటీవల ఆషికి 3 సినిమాను ప్రకటించారు. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో ఆషికి 3 సినిమా రూపొందబోతుంది. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తి అయ్యి షూటింగ్ ప్రారంభం అయిందనే వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో హీరోయిన్‌గా యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీని ఎంపిక చేయడం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఆమె చేసిన పాత్రలన్నీ బోల్డ్ పాత్రలే కావడంతో ఆషికి 3 కి ఆ ఇమేజ్ తప్పుగా వెళ్తుందేమో అనే ఉద్దేశ్యంతో తప్పని సరి పరిస్థితుల్లో త్రిప్తి డిమ్రీని తొలగించారని సమాచారం అందుతోంది.ఆషికి 3 నుంచి త్రిప్తి డిమ్రీ తప్పుకోవడం కన్ఫర్మ్ అయ్యింది. ఆమె స్థానంలో నటించబోతున్న హీరోయిన్ ఎవరు అనే విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. బాలీవుడ్ వర్గాల్లో అనూహ్యంగా సౌత్ హీరోయిన్ పేరు వినిపిస్తోంది. ఆషికి 3 సినిమా కోసం తెలుగు హీరోయిన్ శ్రీలీలను ఎంపిక చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయట. దర్శకుడు అనురాగ్ బసు ఇటీవల శ్రీలీలతో సంప్రదింపులు జరిపారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై క్లారిటీ రావాల్సి ఉంది. కార్తీక్ ఆర్యన్‌కి జోడీగా శ్రీలీల అయితే బాగుంటుంది అనే అభిప్రాయంను అప్పుడే కొందరు సోషల్ మీడియా ద్వారా వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరి కాంబోలో ఆషికి 3 వస్తే హిట్ కావడం ఖాయం అంటున్నారు.కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఆషికి 3 సినిమాలోనే కాకుండా సైఫ్ అలీ ఖాన్ తనయుడు ఇబ్రహీం సరసన శ్రీలీల నటించే అవకాశం ఉంది. ఆ సినిమాకు సంబంధించిన చర్చలు గతంలోనే జరిగాయి. ఒకేసారి బాలీవుడ్‌లో శ్రీలీల రెండు సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి. గత ఏడాది మహేష్ బాబు హీరోగా నటించిన గుంటూరు కారం సినిమాలో నటించింది. అదే ఏడాది చివర్లో పుష్ప 2 సినిమాలో ఐటెం సాంగ్‌లో నటించి మెప్పించింది. ప్రస్తుతం శ్రీలీల కిట్టీలో చాలా సినిమాలే ఉన్నాయి. కనుక ముందు ముందు బాలీవుడ్‌లోనూ ఈ అమ్మడు బిజీ అయితే పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం తెలుగులో అత్యధిక సినిమాలు చేస్తున్న హీరోయిన్‌గా ఈ అమ్మడు నిలిచిన విషయం తెల్సిందే.

# సిద్ధు ట్రైయాంగిల్ రొమాన్స్.. ఇద్దరితో ఇలా..




టాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం కొత్త తరహాలో క్రేజ్ అందుకుంటున్న వారిలో సిద్ధూ జొన్నలగడ్డ ఒకరు. కేవలం యూత్‌కే కాదు, ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా ఆకట్టుకుంటూ తనకంటూ ఓ ఫ్యాన్ బేస్ ఏర్పరచుకున్నారు. 'డీజే టిల్లు' వంటి సినిమాలతో హీరోగా క్రేజ్ సంపాదించుకున్న సిద్ధూ, ఇప్పుడు మరో సాలిడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నాడు. ఆ సినిమా పేరు 'తెలుసుకాదా'. ఈ సినిమా టైటిల్‌తోనే ఆసక్తి రేపుతోంది.ప్రేమికుల దినోత్సవం సందర్భంగా 'తెలుసుకాదా' నుంచి మేకర్స్ కొత్త లుక్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో సిద్ధూ జొన్నలగడ్డ ఒకరితో రొమాంటిక్‌గా ఉంటూ, మరో అమ్మాయిని చూస్తూ చిరునవ్వు చిందిస్తున్నారు. ఒకవైపు రాశీ ఖన్నా సిద్ధూకి కిస్ ఇస్తుండగా, మరోవైపు శ్రీనిధి శెట్టి అసహనంగా చూస్తూ కనిపించడం పోస్టర్‌ను మరింత ఇంట్రెస్టింగ్‌గా మార్చింది. ఈ లుక్ చూసినవారు సినిమా పక్కా లవ్ ట్రైయాంగిల్ అని అర్థం చేసుకుంటున్నారు.ఇప్పటివరకు సిద్ధూ చేసిన సినిమాల్లో రొమాన్స్ కి ఓ ప్రత్యేకమైన హావభావం ఉంటుంది. ఆ రొమాన్స్‌లో డ్రామా, ఫన్, ఎమోషన్ అన్నీ మిక్స్ చేసి హైలెట్ చేశాడు. ఇక ఇప్పుడు 'తెలుసుకాదా'తో సిద్ధూ మరోసారి తన స్టైల్ చూపిస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి ఇద్దరూ అద్భుతమైన నటీమణులు కావడంతో, ఈ సినిమాలో వారి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో అనే ఆసక్తి పెరిగింది.ఈ సినిమా ద్వారా ప్రముఖ స్టైలిస్ట్ రైటర్ నీరజా కోనా దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. నీరజా కోనా టాలీవుడ్‌లో పలు స్టార్ హీరోల సినిమాలకు స్టైలిస్ట్‌గా పని చేశారు. ఆమె దర్శకత్వం వహిస్తున్న మొదటి సినిమా కావడంతో, నీరజా ఎలాంటి కథను సిద్ధూకు ఇచ్చారో అన్నది పెద్ద క్వశ్చన్ గా మారింది. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.సిద్ధూ జొన్నలగడ్డ సినిమాల్లో డైలాగ్స్, కామెడీ టైమింగ్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. ముఖ్యంగా యువతలో సిద్ధూకి ఉన్న క్రేజ్ వల్ల 'తెలుసుకాదా'పై భారీ అంచనాలు ఉన్నాయి. అందులోను లవ్ ట్రైయాంగిల్ జానర్‌లో సినిమాలు తెలుగు ఆడియన్స్ ఎక్కువగా ఇష్టపడుతారు. ఈ సినిమాలో సానుకూలమైన ఎమోషన్లు, సున్నితమైన ప్రేమ భావనలు ఉంటాయని ఫిల్మ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా త్వరలో టీజర్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. వాలెంటైన్స్ డే స్పెషల్ పోస్టర్‌తోనే హైప్ పెంచిన మేకర్స్, త్వరలోనే మరో క్రేజీ అప్డేట్ ఇస్తారని సమాచారం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM